17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 17 సెప్టెంబర్ 2024 | పేజీలు 9

# 18న మూడు అన్న క్యాంటీన్లు ప్రారంభం..

## అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటన

### పట్టణ ప్రాంతంలో పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యం..ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం విద్య, మేజర్ న్యూస్

వైసీపీ ప్రభుత్వంలో అనంతపురం నగరంలో మూసివేసిన అన్నా క్యాంటీన్లను మళ్లీ తెరవబోతున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈనెల 18వ తేదీన మూడు అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని ఆయన వివరించారు.




ఓల్డ్ టౌన్ లోని గుత్తి రోడ్డు లో ఒక అన్న క్యాంటీన్, రైల్వే స్టేషన్ వద్ద ఒక అన్న క్యాంటీన్, బళ్లారి బైపాస్ లో మరో క్యాంటీన్ ప్రారంభిస్తామని చెప్పారు. ఇప్పటికే క్యాంటీన్లకి సంబంధించిన అన్ని పనులు పూర్తయినట్లు తెలిపారు. పట్టణ ప్రాంతంలో ఉన్న ప్రతి పేదవాడికి ఆకలి తీర్చడమే అన్నాక్యాంటీన్ ఉద్దేశం అని తెలిపారు. నగరానికి గ్రామీణ ప్రాంతాల నుంచి చాలామంది కూలీలు వస్తుం టారని.. అలాగే ఎక్కువమంది ఆకలితో ఇబ్బంది పడుతుంటారని.. ఇలాంటి పరిస్థితుల్లో ఐదు రూపాయలకే వారికి నాణ్యమైన భోజనం

మిగతా 3లో



## ఘనంగా మిలాద్ - ఉన్- నబీ శాంతి ర్యాలీ

ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

05

## జర్నలిస్టులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

ఎమ్మెల్యే రాజు

08



# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

## ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యము అని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా ఎన్డీఏ పార్టీ కార్యాలయమును వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి జన్మదిన వేడుకలు ఎన్డీఏ కూటమిలో గల బిజెపి, జనసేన, టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు యొక్క నడుమ అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి, తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ నా జన్మదిన వేడుకలకు ఇంత సంబరంగా జరపడం నా అదృష్టంగా భావిస్తానని మంత్రి తెలిపారు. అనంతరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి,



బిజెపి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు, బిజెపి నాయకులు షాకే ఓబులేష్, జింక చంద్రశేఖర్ అంబటి సతీష్, జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయ శ్రీ, గిరిరాజు రవి, జింక రామాంజనేయులు తదితరులు మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నేడు నాకు ధర్మవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా అవకాశం ఇచ్చిన ప్రజలకు ఎన్డీఏ కూటమి వారికి వారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజల యొక్క ఆశీస్సులతో తాను నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుతూ ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా నిరంతరం తాను కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నియోజకవర్గాలలో ఎన్డీఏ కూటమికి సంబంధించిన వ్యక్తులను ఆయా మండలాలలో గ్రీవెన్స్ డే ను నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి తాను కృషి

మిగతా 3లో

## సీట్ల భర్తీపై విచారణకు జాప్యం ఎందుకు?

### అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో విచారణ జరిగిందా ?

- అధికారులను అడిగితే విచారణ జరుగుతుందనే సమాధానం
- విచారణకు ఆదేశించి నెలరోజులు గడిచినా వెల్లడి కాని రిపోర్టు
- అదనపు సీట్ల భర్తీలోనూ రోస్టర్ పాటించలేదని డీసీవోపై విమర్శలు
- దళిత విద్యార్థులకు అన్యాయం జరిగితే ఇంత నిర్లక్ష్యమా? అని సంఘాల మండిపాటు..

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :

ఉమ్మడి అనంతపురము జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో సీట్ల భర్తీ వివాదస్పదంపై విచారణ ఏమైందో అంతుపట్టడం లేదు. ఐదవ తరగతిలో మిగులు సీట్ల భర్తీ పారదర్శకంగా జరగలేదని, మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరిగిందని, సిఫార్సులకు ప్రాధాన్యత ఇచ్చి అర్హత పరీక్ష రాయని, మెరిట్ లేని విద్యార్థులకు సీట్లు ఇచ్చారని దళిత సంఘాలు గత నెలలోనే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమర్‌కు ఫిర్యాదు చేశాయి. వెంటనే ఆయన స్పందించి సీట్ల భర్తీలో అవకతవకాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ డి.డి కుష్బు కొరారిని ఆదేశించారు. విచారణకు ఆదేశించి నెల రోజులు గడిచినా సీట్ల భర్తీపై

02




08

## నగరంలో మిలాద్ ఉన్ నబి ర్యాలీ

పాల్గొన్న నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం

నగరంలో మిలాద్ ఉన్ నబి పండుగని పురస్కరించుకుని నిర్వహించిన ర్యాలీలో నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం పాల్గొన్నారు.

# విద్యార్థుల బాధలు పట్టవా?

### ఆసుపత్రి గేటు దాటాలంటే ఫీట్లు చేయాల్సిందే

### నిద్రావస్థలో అధికార యంత్రాంగం

### విద్యార్థుల వ్యథలు పట్టని అధికారులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విద్యార్థుల బాధలు అధికార యంత్రాంగానికి పట్టడం లేదు. అధికారులు ఉదయం ఎనిమిది నుంచి రెండు గంటల వరకు మాత్రమే వెనుక ఉన్న గేటును తెరిచి ఉంచడంతో రెండు దాటిన తర్వాత ఆసుపత్రికి రావాలంటే విద్యార్థులకు ఫీట్లు తప్పడం లేదు. ఇటు అధికార యంత్రాంగం కానీ, ప్రజా ప్రతినిధులు కానీ ఈ సమస్యపై కనీసం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారు. ఆసుపత్రికి వచ్చే



వారు తీవ్ర అవస్థలు పడుతున్న వారి బాధలు ఎవరికీ పట్టడం లేదు. ఎంత చెప్పినా అధికార యంత్రాంగంలో మార్పులు రాకపోవడంతో ప్రతిరోజు తీవ్ర అవస్థలతో గేటు దూకి రావాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. అధికారుల సైతం అదే గేటు నుంచి వచ్చే పరిస్థితి ఉన్నప్పటికీ కేవలం తమ స్వార్థ ప్రయోజనాల కోసం గేటును మూసి మానసిక ఆనందం పొందుతున్నారు. వారి నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు సిబ్బంది ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రికి రావాలంటే బాధలు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు కనువిప్పు కలిగించి గేటు తెరిచడం ఉత్తమమని కోరుతున్నారు.

## అమర రాజా కంపెనీలో 160 మందికి ఉద్యోగాలు

- నియామక పత్రాలు అందజేసిన కంపెనీ ప్రతినిధులు
- జాబ్ మేళా నిర్వహించిన అమర్ రాజా కంపెనీకి ప్రత్యేక కృతజ్ఞతలు - మాజీ ఎమ్మెల్సీ గుండుమల

05

## కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో ఓనం వేడుకలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయం 1 వ రోడ్డు అనంతపురం క్రోధి నామ సంవత్సరం దక్షిణా యనం వర్ష ఋతువు భాద్రపద శుద్ధ త్రయోదశి ఓనం పండుగ ఘనంగా నిర్వహి ంచారు. సోమవారం ఉదయం 6 గంటల 30 నిమిషాలకు అయ్యప్ప స్వామి వారికి విశేషంగా సుగంధద్రవ్యాభిషేకం, మూలిక లతో అభిషేకం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు మహా మంగళ హారతి అనంతరం తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.

## మహమ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయం

### పట్టణంలో వేడుకగా మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మహమ్మద్ ప్రవక్త బోధ నలు సర్వ మానవాళికి అనుసరణీయమని ముస్లిం మత పెద్దలు అన్నారు. సోమవారం పట్టణంలో మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజైన మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలను మత పెద్దలు ముస్లిం శ్రేణులతో కలిసి వేడుకగా నిర్వహించారు. ఈ వేడుకలకు తేదేపా సీనియర్ నాయకులు ప్యారం కేశవానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్యారం కేశవానంద అర్బన్ సీఐ సురేష్ బాబుతో కలిసి పవిత్ర జెండాకు పూలమాలను సమర్పించి అల్లా హ్ దీవెనలు తీసుకున్నారు. అనంతరం ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. మత పెద్దలు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త దాతృత్వం, కరుణ, ధార్మిక చింతన, సర్వ మానవాళి ఐక్యమత్యాన్ని ఆకాంక్షించారని తెలిపారు. మానవాళిని ధర్మ మార్గంలో, సత్యమార్గంలో నడుచుకునేలా ప్రవక్త ప్రబోధించారన్నారు. ముస్లింలు మహమ్మద్ ప్రవక్త ఉపదేశాన్ని అనుసరిస్తూ అల్లాహ్ మార్గంలో నడవాలని సూచించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు పవిత్ర జెండాతో పట్టణ పురవీధుల వెంబడి భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా మైనార్టీ విభాగం నాయకులు రహంతుల్లా, యూనస్, మాజీ వార్డ్ మెంబర్ బేల్దారి భాష, తాజుద్దీన్, కాంట్రాక్టర్ ముష్టూర్ భాష, కప్పట్రాళ్ల దాదా ఖలందర్, ఎంపీటీసీ సభ్యులు డి. వన్నూర్ సాబ్ పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## దేశం ఒక గొప్ప పార్లమెంటేరియన్‌ను కోల్పోయింది

### సీతారాం ఏచూరి మృతి సిపిఎంకు తీరని లోటు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దివంగత సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గొప్ప పార్లమెంటేరియన్ అని, పార్లమెంట్ సభ్యుడిగా రైతుల కష్టాలు, కార్మికుల ఇబ్బందులు, ప్రభుత్వ ఆర్థిక విధానాలు, విదేశాంగ విధానం పై పార్టీ తరఫున బలమైన గొంతుకను అనేకసార్లు వినిపించారని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లప్ప, మండల కార్యదర్శి మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు జ్ఞానమూర్తి, కృష్ణమూర్తి, వజ్రకరూర్ మండల కన్వీనర్ విరుపాక్షి తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కవిత హోటల్ వద్ద సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత సీతారాం ఏచూరి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, విద్యావేత్త డి. ఎర్రి స్వామి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశు లు, సిపిఎం మాజీ సభ్యులు సాదిక్, మాజీ జెడ్పిటిసి సింగాడి తిప్పయ్య , వైద్య విస్తరణ అధికారి గురు ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం ప్రతినిధులు ముఖ్య అతిథులతో కలిసి దివంగత ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. దేవుడు ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చాలని కోరుకున్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ



సీతారాం ఏచూరి మృతితో దేశం ఓ ప్రజా పోరాట యోధున్ని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. తెలుగు ప్రాంతం నుంచి ప్రశ్నించే గొంతుక మూగబోయిందని, ఆయన మరణం కమ్యూనిస్టు కార్యకర్తలకు తీరని శోకాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్ధాంతానికి కట్టుబడిన ఏచూరి అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీల నుంచి స్నేహితుల్ని పొందగలిగారని, ప్రజా సమస్యలపై లోతైన అవగాహన, ప్రజలతో నిరంతర సంబంధాలు ఆయన సొంతమని కీర్తించారు. దశాబ్దాల కాలంగా కమ్యూనిస్టు సిద్ధాంతాల వ్యాప్తికి అలుపెరుగని పోరాటం చేసి, సామాన్యుడి జీవితాల్లో వెలుగులు నింపడానికి కృషి చేసిన ఆయన మృతితో అరుణ జ్యోతి ఆరిపోయినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆంజనేయులు, సీనప్ప, వీరాంజనేయులు, మురళి, రవికుమార్, రామాంజనేయులు నాయక్, కుమ్మరి వెంకటేశులు, మాజీ ఎంపీటీసీ నాగన్న, ముండాసు ఓబులేసు, సిద్ధప్ప , కోనంకి రాముడు తదితరులు పాల్గొన్నారు.

## నెలవారి పదోన్నతులకోసం ఉద్యమిస్తాం : ఏపీటీఎఫ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఏపీటీఎఫ్ జోనల్ సమావేశము అనంత పురం స్థానిక ఉపాధ్యాయ భవన్ లో జోనల్ కార్యదర్శి సతీష్ కుమార్ అధ్యక్ష తన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీటీఎఫ్ రాష్ట్రపూర్వ కార్యదర్శి బి నరసింహులు, జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా నెలవారి పదోన్నతులు గత రెండు సంవత్సర కాలంగా ఇవ్వనందున వేలాదిగా ఖాళీలు అలాగే ఉండడం దానికి పరిష్కారం గా ఉపాధ్యాయులను పని సర్దుబాటు పేరుతో ఇలాంటి ఆర్థిక సౌలభ్యం లేకుం డా పని ఒత్తిడిని పెంచుతూ వేలాది మంది ఉపాధ్యాయులను అసంబద్ధంగా ఆశాస్త్రీయంగా మండల స్థాయిలో జరిగిపోవాల్సిన పని సర్దుబాటు ప్రక్రియని రాష్ట్ర కేంద్రీకృతంగా చేయడం వల్ల అనేకమంది ఉపాధ్యాయులు ముఖ్యంగా మహిళ ఉపాధ్యాయు లు ఎంతో మానసిక ఆందోళనలకే గురి అయ్యేలా ప్రక్రియని అసంపూర్తిగానే బలవంతంగా కొనసాగించడం నేటికీ కూడా పరిష్కారం కానీ అనేక సమస్యలతోనే బలవంతంగా సుదూర ప్రాంతాలకు వారిని తరలించారన్నారు. ఈ నిర్ణయాన్ని ఏ పి టి ఎఫ్ అనంతపురం జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుంది నిబంధనల మేరకు పని సర్దుబాటు 8 కిలోమీటర్ల లోగా ఉండాలని స్పష్టంగా ఉన్నప్పటికీ డివిజన్ పేరుతో దూర ప్రాంతాలకి ఉత్తర్వులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు కావున వెంటనే ప్రభుత్వం నెలవారి పదోన్నతులు చేపట్టాలని అలా కాని ఎడల



దశల వారి ఉద్యమాన్ని చేపడతామని ప్రకటించారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సి రాజుద్దీన్ మాట్లాడుతూ.. పిఎఫ్ లోన్లు పార్ట్ ఫైనల్ లు ఏపీజేఎల్ఐ సెటిల్మెంట్లు దాదాపు రెండు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న ఏఆర్నెడ్ లీవులు పెండింగ్లో ఉన్న బకాయిలు తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని గ్రామీణ విద్యారంగం పట్ల విఘాతం కలిగించేలా ప్రమాదకరంగా ఉన్నటువంటి జీవో 117 ని రద్దు చేయడమే విద్యారంగంలోని అనేక సమస్యలకి పరిష్కారమని పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు ఇంతవరకు కూడా వాళ్ళు ఏ మెడియంలో పరీక్ష రాయాలి ఏం మీడియం లో చదువుకోవాలి అనేటువంటి స్పష్టత లేకుండా నేటికీ ప్రభుత్వం విద్యార్థులను గందరగోళానికి గురిచేస్తుందని వెంటనే ప్రభుత్వం తెలుగు మీడియంలో పరీక్షలు రాయడానికి ఉత్తర్వులు ఇవ్వాలని మధ్యంతరభృతిని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారు బి వెంకటేశులు జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మయ్య సతీష్ రాష్ట్ర కౌన్సిలర్ జి వి రమణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప జిల్లా నాయకులు చిదంబర రెడ్డి మహేష్ ఓబులేసు ఆంజనేయులు రాప్తాడు ఓబులేసు హిమగిరి ప్రసాద్ అడవిరాజు గురుమూర్తి అక్కులన్న తదితరులు పాల్గొన్నారు.

## కూలిన హెచ్చెల్సీ బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే కాలవ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని మాల్యము నుండి నాగేపల్లికి పోవు రహదారిలో హెచ్.ఎల్.సి కాలవ వంతెన రెండు రోజుల క్రితం కూలిపోయింది. కూలిన వంతెన ను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ వీలైనంత తొందరగా ఈ వంతెనను నిర్మించాలన్నారు. అంతవరకు ఆ గ్రామాల ప్రజలకు ఇబ్బంది కలగకుండా హెచ్ ఎల్ సి కాలువ ఎడమవైపు నుండి జెసిబి సహాయంతో ముళ్ళ కంప చెట్లను తొలగించి గుంతలను సమానంగా చేసి రోడ్డుపై మట్టి తోలించి రోడ్డును యధావిధిగా ఇబ్బంది లేకుండా తెలుగుదేశం పార్టీ నాయకులు క్లస్టర్ ఇన్చార్జ్ ఆనంద్ రాజులు ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా హుటాహుటిన సొంత నిధులతోనైనా పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు, చాంద్ భాషా, బీటి రమేష్, హెచ్ ఎల్ సి డిఈ మద్దిలేటి, అశోక్ కుమార్, కిష్టప్ప, శరబన్న గౌడ, హనుమాపురం సర్పంచ్ జయరాం చౌదరి, లస్కర్ నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## సీట్ల భర్తీపై విచారణకు జాప్యం ఎందుకు?

▸▸ మొదటి పేజీ తరువాయి

విచారణ జరిగిందో... జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. దళిత సంఘాల నాయకులు పలు మార్లు డి.డి కుష్బు కొఠారిని వెళ్లి కలసి విచారణ నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కోరారు. పలుమార్లు జిల్లా కలెక్టర్, డిఆర్వోను కూడా దళిత సంఘాలు కలసి విన్నవించాయి. ఇలా దాదాపు నెల రోజుల పాటు దళిత సంఘాలు సీట్ల భర్తీపై సమగ్ర విచారణ జరిపి నిజనిజాలు వెలుగులోకి తీయాలని ఆందోళనలు, కలెక్టరేట్ ముట్టడిలు కూడా నిర్వహించారు. అయినప్పటికి ఇంత వరకు విచారణ ఎంత వరకు వచ్చింది.... ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొందని దళిత సంఘాలు పేర్కొంటున్నాయి. ఒక వేళ విచారణ పూర్తయితే నివేదిక కలెక్టర్‌కు ఆందచేశారా... అందచేసి ఉంటే ఎందుకు బహిర్గతం చేయలేదోనని అనేక అనుమానాలు దళిత సంఘాల్లో వ్యక్తమవుతున్నాయి. ఇది ఇలా ఉంటే కలెక్టర్ చొరతో అనంతపురము జిల్లాకు మంజూరైన 183 అదనపు సీట్ల భర్తీకి డీసీవో విడుదల చేసిన పత్రిక ప్రకటనలోనూ ఎస్సీ విద్యార్థులు మాత్రమే అర్హులని, వారు మాత్రమే పరీక్షకు ధరఖాస్తు చేసుకోవాలని ప్రకటించారు. కాని పరీక్షకు ఎస్టీ,బీసీ,బీసీ విద్యార్థులు ధరఖాస్తు చేసుకున్న వారితో పరీక్షలు రాయించి సీట్లు కూడా కేటాయించారు. అయితే డిసివో రోస్టర్ నిబంధనలు పాటించలేదని దళిత సంఘాలు జిల్లా కలెక్టర్‌కు దళిత సంఘాలు ఫిర్యాదు చేశాయి. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ఇంత పెద్ద ఎత్తున సీట్ల భర్తీ వివాదస్పదమయినా, దళిత విద్యార్థులకు అన్యాయం జరిగిందని సాక్షాధారాల తో సహా కలెక్టర్, విచారణ అధికారులకు అందచేసి నెల రోజులు గడిచినా విచారణలో పురోగతి లేకపోవడం, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై దళిత సంఘాలు మండిపడుతున్నాయి. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే విచారణ నివేదిక తెప్పించుకుని, వాటి ఆధారంగా డిసివోపై చర్యలు తీసుకోకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని జిల్లాలోని దళిత సంఘాలు తెలియజేస్తున్నాయి.

## ఏపియూడబ్ల్యూజే నూతన కమిటీ సమావేశం

**గుత్తి, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ భి అతిథి గృహంలో సోమవారం ఏపియూడబ్ల్యూజే నూతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఏపియూడబ్ల్యూజే గుంతకల్లు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్ అద్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ త్వరలో ఏపియూడబ్ల్యూజే మండల కమిటీ ఏర్పాటు చేసి మండల అద్యక్షుడు, ప్రధాన కార్యదర్శితో పాటు తదితర పదవులను ఎన్నుకోవడం జరుగుతుం దన్నారు. అంతేకాకుండా పాత్రికేయులు సమస్యలపై దృష్టి సాదింస్తామన్నారు .అదేవిధంగా దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్నా ఇళ్ల పట్టాలపై కార్యచరణ చేసి ఏపియూడబ్ల్యూజే లోని ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు మంజూరై విధంగా కృషి చేస్తామన్నారు. పాత్రికేయులు ఐకమత్యంగా ఉంటు సమస్యలు పరిష్కారించు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తన్నీరు శ్రీనివాసులు, అయూబ్ బాషా, నాగరాజు, యల్లప్ప, సులేమాన్, రంగస్వామి, యస్ ఎమ్ బాషా, ఖాజా, రామకృష్ణ, కేయస్ కే సునీల్, శేఖర్, వసంత్, సుధీర్ నాధ్ తో తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.



## జాతీయ అవార్డు గ్రహీతలకు

# ఆత్మీయ సత్కారం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండలానికి చెందిన సామాజిక కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బెంజిమెన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డును, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఎంపీ మల్లికార్జున భారత సేవారత్న అవార్డును అందుకోవడం హర్షణీయమని శ్రీ గాంధీ హరిజన హాస్టల్ కమిటీ అధ్యక్షురాలు విశ్రాంత సిడిపిఓ రామాంజనమ్మ, కమిటీ సభ్యులు పాల్తూరు ఆనందరాజు, చాబాల సర్పంచ్ జగదీష్ కొనియాడారు. సోమవారం స్థానిక హరిజన హాస్టల్ ప్రాంగణం వేదికగా చాబాల సర్పంచ్ జగదీష్ అధ్యక్షతన అవార్డు గ్రహీతలకు ఆత్మీయ సన్మాన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు బెంజిమెన్, ఎంపీ మల్లికార్జున కు శాలువాలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. వక్తలు మాట్లాడుతూ బెంగళూరు సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సముదాయ భవనంలో ఇటీవల జరిగిన సోమల రాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా వ్యవస్థాపకులు శివరాజ్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి శివ నాగేశ్వరరావు బెంజిమెన్, ఎంపీ మల్లికార్జునలకు అవార్డును ప్రధానం చేసి ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందించినట్లు గుర్తు చేశారు. బెంజిమెన్ గత 35 ఏళ్లుగా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు తెలిపారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం విద్యాసంస్థల వేదికగా ఎన్నో రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అంతర్జాతీయ సేవా భారత్ అవార్డు గ్రహీత ఎంపీ మల్లికార్జున గత 14 ఏళ్లుగా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, రక్త దాన శిబిరాలను ఏర్పాటు చేసి రక్త దానం చేసే విధంగా విద్యార్థులను ప్రోత్సహించినట్లు కొనియాడారు. స్వాతంత్ర సమరయోధులు, మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహిస్తూ వారి ఆశయ సాధనను ప్రజల్లో పెంపొందిస్తున్నట్లు తెలిపారు. ఎంపీ మల్లికార్జున 18 సార్లు రక్తదానం చేసి రక్తదాతగా మానవత్వం చాటుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు అంకేతిప్పేస్వామి, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సిపిఎం నాయకులు విరూపాక్షి, సిఐటియు నాయకులు సుధాకర్, ఆరోగ్య సిబ్బంది నాగేంద్ర, ఆంటోనీ, పొట్టిపాడు గోవిందు, ఎల్లప్ప, ప్యాపిలి భీమకృష్ణ, నింబగల్ రాము, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## హిందూ ముస్లింలు అన్నదమ్ములుగా

# మెలగాలి - మూర్షద్ పీర్ ఖాద్రి



కనేకల్లు, మేజర్ న్యూస్ : ప్రపంచ శాంతి కొరకు అవతరించిన మహమ్మద్ ప్రవక్త చూపిన దారిలోనే హిందూ ముస్లింలు అందరూ అన్నదమ్ములుగా మెలగాలని దివాన్ పిరా దర్గా ముర్షద్ పీరు ఖాద్రి అన్నారు. మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు అయిన మిలాద్ ఉన్ నబి సందర్భంగా దిగువగేరి మసీదు నుండి వందలాదిమంది ముస్లిం సోదరుల మధ్య మహమ్మద్ ప్రవక్త కేశాలను జెండాని ఊరేగిస్తూ దివాన్ పీరా దర్గా వరకు ర్యాలీ నిర్వహించారు, అనంతరం దివాన్ పీరా దర్గాలో అమ్మ ప్రవక్త కేశాలను భక్తుల దర్శనార్థం ప్రదర్శన కు పెట్టారు రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు ఈ వేడుకల్లో పాల్గొని కేకు కట్ చేసి ప్రత్యేక ప్రార్థన చేశారు ఏర్పాటుచేసిన సమావేశం నందు ముర్షద్ పీరు ఖాద్రి మాట్లాడుతూ ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం ప్రవక్త మహమ్మద్ను విశ్వశాంతి కోసమే అల్లాహ్ నియమించారని అన్నారు. ఆ ప్రవక్త జన్మదిన రోజున ఈద్ ఏ మిలాద్ ఉన్ నబి పండగను జరుపుకుంటామన్నారు. ముస్లింలందరూ అత్యంత పవిత్ర గ్రంథం గా భావించే ఖురాన్ గ్రంథంలో వీటి గురించి తెలిపారన్నారు. మహమ్మద్ ప్రవక్త 570లో రబ్బి అవ్వల్ 12వ రోజున మక్కాలో జన్మించారని అన్నారు. మహమ్మద్ ప్రవక్త సౌదీ అరేబియాలోని క్రీస్తు శకం 570లో పుట్టాడని. 632 సంవత్సరంలో తన తోటి శ్వాస విడిచినట్లు చరిత్ర తెలుపుతుందన్నారు. మిలాద్ ఉన్నబి పండుగ రోజున ముస్లింలందరూ మసీదు ఇతర ప్రాంతాలలో ప్రార్థనలు చేస్తారన్నారు కురాన్ పట్టణం మసీదులో ప్రసంగాలు ప్రసంగాలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ ఫక్రుద్దీన్ సాబ్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనందరాజులు, కల్వకుర్తిలాలెప్ప, ముస్లింసోదరులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

చేస్తానని తెలిపారు. అంతేకాకుండా నేడు విజయవాడ వరద రావడంతో వేలాదిమంది విజయవాడ వాసులు ఇబ్బందులు పడుతున్నారని, వారందరినీ ఆదుకోవలసిన బాధ్యత మన పైన ఉందని, తోచిన సహాయాన్ని అందించి వారిని ఆదుకోవాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి జన్మదినం సందర్భంగా రక్త శిబిరమును ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని వారు సందర్శిస్తూ రక్త దాతలకు పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశా రు. నా జన్మదిన సందర్భంగా రక్త శిబిరంలో దాదాపు 100 మంది రక్తదాతలు రావడం నా అదృష్టంగా భావిస్తానని, ఎంతోమందికి ఈ రక్తం పునర్జన్మ ఇస్తుందని తెలిపారు.

# శిథిలావస్థకు చేరుకున్న 33 తుంగభద్రడ్యాం గేట్లు మార్చేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి

### జిల్లాలో అన్ని చెరువులకు నీరు అందించాలని

### హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ పనులు చేపట్టాలని

### 19న అనంతపురంలో జరిగే ఐఏబి సమావేశంలో చర్చించండి : సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : శిథిలావస్థకు చేరుకున్న 33 తుంగభద్ర డ్యామ్ గేట్లన్నీ మార్చాలని, జిల్లాలో అన్ని చెరువులు కు నీరు అందించాలని హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ కాలువ పనులు చేపట్టాలని ఈనెల 19వ తేదీన అనంతపురంలో జరిగే సాగునీటి సలహా మండలి సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ తెలిపారు. సోమవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుంగభద్ర డ్యామ్ కు సంబంధించి గేట్లను మార్చాలని సి.డబ్ల్యూ.సీ (కేంద్ర జల సంఘం) మాజీ చైర్మన్ ఏకే బజాజ్ నేతృత్వంలోని కమిటీ కూడా ఇదే విషయాన్ని బోర్డుకు స్పష్టం చేసిందని తెలిపారు. ఏడ్యాం గేట్ లైనా 45ఏళ్లు మాత్రమే సమర్థంగా పనిచేస్తాయని తుంగభద్ర డ్యామ్ గేట్లు 70 ఏళ్లుగా పనిచేస్తున్నాయని తుప్పు పట్టినప్పుడు దాన్ని తొలగించి రంగులు వేస్తూ ఉండడం వల్ల వాటి మందం తగ్గిందని బలహీనంగా మారాయని దీనివల్ల ఆగస్టు 10న డ్యామ్ 19వ గేటు కొట్టుకుపోయిందని తేల్చి చెప్పారని పేర్కొన్నారు. డ్యాం భద్రత దృష్ట్యా 33 గేట్లను మార్చి వాటి స్థానంలో కొత్త గేట్లు అమర్చాలని ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికను ఇప్పటికే నేషనల్ డ్యామ్ సేఫ్టీ కమిటీ సిడబ్ల్యూసీ కి, ఏకే బజాజ్ అందించారని తెలిపారు. కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో స్టాప్ లాగ్ గేటు ఏర్పాటు చేయడానికి ఐదు కోట్లకు పైగా బోర్డు ఖర్చు పెట్టిందని ఒక్క గేటు ఏర్పాటుకు 8 కోట్లకు పైగా వ్యయం అవుతుందని 33 గేట్లు ఏర్పాటు చేయాలంటే 264 కోట్లకు పైగా వ్యయం అవుతుందని నిపుణులు అంచనా వేశారని పేర్కొన్నారు. గేటు ఎత్తడానికి దించడానికి వీలుగా హైడ్రాలిక్ హాయిస్ట్ వంటి అధునాతన వ్యవస్థను ఏర్పాటు చేయాలంటే అదనంగా మరో వంద కోట్ల వరకు వ్యయం అవుతుందని లెక్కలు వేస్తున్నారని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు నీటి కేటాయింపులు, ఆయుకట్టు ఆధారంగా దామాషా పద్ధతులలో భరించాల్సి ఉంటుందన్నారు. తుంగభద్ర బోర్డుకు స్పష్టం చేసిన ఏకే బజాజ్ కమిటీ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొని వచ్చి తుంగభద్ర డ్యాం 33 గేట్లను మార్చి వాటి స్థానములో కొత్త గేట్లు అమర్చాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. అదేవిధంగా హంద్రీ నీవా సామర్థ్యంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని హంద్రీ నీవా నీరు పొలాలకు చేరాలంటే పిల్ల కాలువలు తవ్వాలి. (డిస్ట్రిబ్యూటరీలు) గత వైసిపి ప్రభుత్వం 5వేలు క్యూసెక్కుల నుండి పది వేలు క్యూసెక్కులకు పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. 19వ తేదీన జరిగే సాగునీటి సలహా మండలి సమావేశం తూతూ మంత్రంగా కాకుండా ప్రజా ప్రతినిధులు అధికారులు పారదర్శకంగా చర్చలు జరిపి నిర్ణయాలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఉరవకొండ తాలూకా సిపిఐ పార్టీ కార్యదర్శి మల్లికార్జున, వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, కూడేరు కార్యదర్శి నారాయణమ్మ పార్టీ నాయకులు గన్నే మల్లేష్ తిప్పయ్య, యువజన సంఘం నాయకులు సంతోష్ కుమార్, పార్టీ మరియు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని సూర్య నగర్ రోడ్డులో ఉన్న 80 ఫీట్ రోడ్డులో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో కార్పెంటర్ ఆచారి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నగరానికి చెందిన అతను తన సైకిల్ లో వెళ్తుండగా ఒక్కసారిగా అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో అటు నుంచి వచ్చిన ట్రాక్టర్ అతని మీద నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. గమనించిన స్థానికులు అతనిని హుటాహుటిన ఆటో సహాయంతో నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అతనిని పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందన్నారు. సంఘటనకు సంబంధించి ట్రాఫిక్ పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని 5వ రోడ్డు కు చెందిన అనిత (23) అనే వివాహిత సోమవారం ఉదయం తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఐదవ రోడ్డు కు చెందిన అనితకు నాలుగేళ్ల క్రితం బాలు అనే వ్యక్తితో వివాహం అయింది. వివాహం అయినప్పటి నుంచి ఆమెను నిత్యం చిత్రహింసలకు గురి చేసేవాడని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె ఆత్మహత్యకు భర్త కారణమంటూ వారి కుటుంబ సభ్యులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అతనిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి త్రీటౌన్ పోలీసుల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 18న మూడు అన్న క్యాంటీన్లు ప్రారంభం..

▸▸ మొదటి పేజీ తరువాయి

అందించాలన్న ఉద్దేశంతో ఈ క్యాంటీన్లను గత టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. అయితే వైసిపి కక్ష సాధింపులో భాగంగా.. టిడిపికి మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతో ఆ క్యాంటీన్లను రద్దు చేశారన్నారు. అప్పుడు నిర్మించిన అన్న క్యాంటీన్లన్నీ శిథిలావస్థకు చేర్చారన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే వీటిని ప్రారంభిస్తామని చెప్పామని.. ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నట్లు ఆయన వివరించారు. 18వ తేదీన మూడు క్యాంటీన్లను ప్రారంభిస్తామని... రానున్న రోజుల్లో ఇంకా అవసరం ఉన్న చోట కూడా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గం కేంద్రంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురవీ ధులలో ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనం తరం అస్రార్ కట్ట వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మతపెద్దలు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త 570లో రబీ అల్ అవ్వల్ పన్నెండవ రోజున మక్కాలో జన్మించారని కొందరు ముస్లింలు నమ్ముతారని తెలియజేశారు. ఇస్లామియా కాలమాన పట్టిక ప్రకారం మహ మ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లింలు మిలాద్-ఉన్-నబీ పండుగ అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకొంటారుని అన్నారు. 12 రోజుల పాటు ప్రవక్త జీవిత విశేషాలు తెలియజేస్తూ మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడతారుని తెలిపారు. కాగా, మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని ముస్లింలందరికీ వారు శుభాకాంక్షలు తెలిపారు.





## ముస్లిం మత పెద్దలకు, ప్రజలకు మిలాద్ నబి శుభాకాంక్షలు తెల్పిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, మేజర్ న్యూస్ :** మిలాద్ నభి పండుగను పురస్కరించుకుని ముస్లిం మత పెద్దలకు, ప్రజలకు నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతిపూర్వక మానవ సమాజాన్ని నెలకొల్పేందుకు జీవితాన్ని అంకితం చేసిన మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం మనందరకు చాలా సంతోషమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ పుష్పగుచ్ఛం ఇచ్చి ముస్లిం మైనార్టీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీలు మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ కి షాలువ కప్పినారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు ఆఫీసాబ్ మహబూబ్ బాషా, మౌలానా ఇస్మాయిల్ , హాఫీజు ఖలిల్, జిల్లా టీడీపీ నాయకులు బాబా ఫక్రుద్దీన్ వలి, యం.యస్.పి. సీనియర్ నాయకులు కరెంటు పీరా, టీడీపీ మైనార్టీ నాయకులు పూల బాబా ఫక్రుద్దీన్, గపూర్, అంచల ఖాసీం వలి, నూరు మహమ్మద్, జాఫర్ ఖాన్, చాపల మాబు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం!!

### గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో ఆడేలా ఎదగాలి

### క్రీడల కోసం ఆర్డీటీ చేస్తున్న కృషి అభినందనీయం

### మంత్రి సత్యకుమార్ యాదవ్






**ధర్మవరం మేజర్ న్యూస్:** క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా లభిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరంలో జరుగుతున్న అటల్ బిహారీ వాజ్పేయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ముఖ్యఅతిథిగా మంత్రి సత్య కుమార్ హాజరయ్యారు. సోమవారం జరిగిన ఫైనల్స్ మ్యాచుల్లో స్టార్ 11 టీం, ఇండియన్ 11 కేటీసీ జట్లు పాల్గొనగా స్టార్ 11 టీం, మీద ఇ 11 కేటీసీ టీం 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. టోర్నమెంట్ విన్నర్స్ మరియు రన్నర్స్ కు మంత్రి సత్య కుమార్ , ఆర్డిటి చైర్మన్ మంచో ఫెర్రర్ లక్ష రూపాయల చెక్కు తో పాటు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడలను చదువులో భాగంగా చూడాలన్నారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం చక్కటి అవకాశాలు కల్పిస్తుందని, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన చెప్పారు. జిల్లాలో ఆర్డీటీ సంస్థ క్రీడల కోసం చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. ఎంతోమంది నైపుణ్యం ఉన్న క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చారని చెప్పారు. అనంతపురంలో దిలీప్రోఫీ లాంటి జాతీయస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు అంటే అది ఆర్డిటి కృషి అని పేర్కొన్నారు. ఈ మ్యాచుల్లో తన ప్రతిభను చూపిన ఇండియన్ 11 కేటీసీ టీం గణేష్ రాయ్ కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు మరియు బెస్ట్ బౌలర్ దక్కింది, మేడాపురం టీం నరేష్ కి ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్, ఎగ్ రైస్ టీం భరత్ టోర్నీలో బెస్ట్ బ్యాటర్ దక్కింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంచో ఫెర్రర్, మంత్రి కార్యాలయ సిబ్బంది హరీష్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, డి చెర్లోపల్లి నారాయణస్వామి, అంబటి సతీష్, ఎర్రజోడు లోకేష్, జింక చంద్ర, సాకే ఓబ్లేస్, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు

## జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తాం

- జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరాడాలి
- రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్
- బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ





**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ మరియుబీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ సంయుక్తంగా పేర్కొన్నారు. సోమవారం సత్యసాయి జిల్లా పుట్టపర్తి లోని సాయి ఆరామం ఫంక్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో (ఎ.పి.యు.డబ్ల్యు.జె) జర్నలిస్ట్ల సమావేశం జరిగింది జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను ప్రారంభించారుఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, ఎంపీ పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరా డాలని తెలిపారు, ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రిక రంగానికి నాలుగో స్తంభాన్నిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు త్వరలో అక్రిడేషన్ కార్డుల, హెల్త్ కార్డులు సంబంధించి సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రితో, డైరెక్టర్ తో, ఆరోగ్యశ్రీ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు రాష్ట్రంలో 12,000 మంది జర్నలిస్టులో ఉన్నారని వారికి కుటుంబ సభ్యులకి అందరికీ హెల్త్ కార్డులు పంపిణీకి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. పత్రికా రంగం జవాబుదారి తనంతో ఉండాలని తెలిపారు ప్రతికూల వార్తలు రాసేటప్పుడు ఆలోచించి రాయాలని తెలిపారు, లేనిపోని వార్తలు రాసి ప్రజలను కన్ఫ్యూజన్ చేయకండి. నాలుగేళ్లలో 25 శాతం పనులు కూడా చేయకపోగా,16 శాతం బిల్లులు మాత్రమే చెల్లించిన జగన్ మోహన రెడ్డి మెడికల్ కాలేజీలో నిర్మాణంలో ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందని పేర్కొన్నారు. ఏపీలో 17 మెడికల్ కళాశాల నిర్మాణం చేస్తానని ఆర్భాటం చేసిన జగన్ వాటిపై నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించారు. ఫేస్ 2 కింద ఐదు మెడికల్ కాలేజీలో మదనపల్లి, ఆదోని, మార్కాపురం, పులివెందుల, పాడేరులో వైద్య కళాశాలలో ప్రారంభించి ఒక్కొక్క కళాశాలలో 150 సీట్లు చొప్పున 750 సీట్లు అదనంగా వైద్య శాఖ కసరత్తు చేసింది. జాతీయ వైద్య కమిషన్ బృందం గత నెల జూన్ 24వ తేదీన మెడికల్ కళాశాలల పనులు తనిఖీ చేసి అసంతృప్తి వ్యక్తంచేసింది. ఆసుపత్రుల పనులు పూర్తయి అయినప్పటికీ మెడికల్ కళాశాల పనులు పెండింగ్ ఉండటంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో పాడేరు మెడికల్ కళాశాలకు లెటర్ ఆఫ్ పర్మిషన్ మంజూరు చేసింది. గత ప్రభుత్వం బోధన సిబ్బంది నియామకాలు కూడా చేపట్టలేదు. పులివెందులలోని మెడికల్ కళాశాలలో సిబ్బంది కొరత ఉన్నదని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు జన్మదినోత్సవ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

### బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ...

ఎన్.డి.ఎ కూటమి ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి వ్యక్తికి అందేలా జర్నలిస్టులు ప్రచారం చేయాలి. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని తెలియజేయడంతో పాటు పాలనలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని కూడా ప్రభుత్వానికి తెలియజేయవలసిన బాధ్యత ఉంది. గత ప్రభుత్వంలో పలుచోట్ల జర్నలిస్టులపై జరిగిన దాడులు బాధాకరం. ఈ ప్రభుత్వంలో జర్నలిస్టులకు అన్ని విధాల రక్షణ కల్పించే బాధ్యత తీసుకుంటాం. జర్నలిస్టుల వెల్ఫేర్ ఫండ్ కోసం 100,116 రూపాయలు ప్రకటించిన మంత్రి సవితమ్మ అదే విదంగా ,గత నెల క్రితం టీవీ 5 కెమెరా మ్యాన్ చంద్ర శేఖర్ హార్ట్ స్ట్రోక్ తో చనిపోగా ఆ కుటుంబాన్నీ ఆదుకుంటామని ఆ కుటుంబానికి 1,00,000 రూపాయలు అందచేస్తానని తెలియచేసిన మంత్రి సవితమ్మ .జర్నలిస్టులు సమాజానికి వెయ్యి మందితో సమానమని, తన గెలుపులో వారు కీలక పాత్ర పోషించారని మంత్రి సవితమ్మ గుర్తు చేశారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అందించేలా ప్రయత్నిస్తామని, క్యాలెండర్ ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీల ప్రజా వేదికలో రూ.17.23 లక్షలు రికవరీ

### ఉపాధిహామీ అధికారులకు 1.04 లక్షల ఫైన్ విధించిన అధికారులు

### సామాజి తనిఖీ కార్యక్రమానికి హాజరుకాని అధికారులకు షోకాజ్ నోటీసులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్:** బెలుగుప్ప మండల ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై అధికారులు సోమవారం బహిరంగ చర్చ నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణము నందు ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి డ్వామా ఏపిడిసుధాకర్ రెడ్డి ఎంపీడీవో రామచంద్ర ఎస్ఆర్ పి లక్ష్మీనారాయణ హాజరై గ్రామపంచాయతీల రికార్డులను పరిశీలించారు మండలంలోని 19 గ్రామపంచాయతీలో ఉపాధి నిధులతో 2023బి 24సంవత్సరం సంబంధించిన పనులకు సామాజిక తనిఖీ చేయడం జరిగింది. క్షేత్రస్థాయిలో తనిఖీ బృందానికి దృష్టికి వచ్చిన సమస్యలను సామాజిక ప్రజా వేదికలో చదివి వినిపించడం జరిగింది. 19 గ్రామ పంచాయతీల్లో 1122 పనులకుగాను 7.38 కోట్ల ఖర్చు చేశారు సామాజిక సిబ్బంది తనిఖీలు నిర్వహించగా 60,87,769రూపాయల అవినీతి జరిగినట్లు గుర్తించడం జరిగింది, ప్రజా వేదికలో గ్రామాల వారిగా అవినీతిని పరిశీలించిన అధికారులు మండల వ్యాప్తంగా 17,33,358 రూపాయలు రికవరికి ఆదేశించినట్లు తెలిపారు, ఇలాంటివి పునరువృతం కాకుండా అధికారులకు ఉపాధి హామీ సిబ్బందికి 1,04000 రూపాయలుఫైన్ కూడా విధించడం జరిగింది అధికారులు తెలిపిన వివరాల మేరకు బెలుగుప్ప మండలంలో బెలుగుప్ప, దుద్దేకుంట గ్రామాల్లో అత్యధికంగా అవినీతి జరిగినట్లు గుర్తించామని బెలుగుప్పలో హౌసింగ్ ఎక్కువ అవినీతి జరిగినట్లు, ఉపాధి హామీ పనుల్లో ఫారం ఫండ్ పనుల్లో ఎక్కువ తేడాలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు, అలాగే దుద్దేకుంట గ్రామాల్లో మాస్టర్లలో సంతకాలు వేరియేషన్ ఉన్నాయని పనులు కూడా ఒకచోట మంజూరు చేసుకుని ఇంకోచోట పనులు చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. కొన్ని గ్రామాల్లో మొక్కలకు నాటి నాటామనే బిల్లులు చేసుకుని మొక్కలు లేకుండా ఉన్నాయని గుర్తించారు. కొన్ని గ్రామాల్లో చేసిన పనుల కొలతలు కూడా చాలా వేరియేషన్ ఉన్నట్లు గుర్తించారు ఏపీ డి మాట్లాడుతూ టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ వెళ్లి సక్రమంగా కొలతలు తీస్తే, అలాగే ఇంజనీర్లు ఫీల్డ్ సందర్శిస్తే ఇలాంటి జరుగవని అన్ని ఫీల్డ్ అసిస్టెంట్ అప్పగిస్తే ఇలాగే జరుగుతాయని ఉపాధి హామీ అధికారుల మీద మండపడ్డాడు, ఎన్నికల ముందు ఉపాధి పనులు చేసామని ఇంతవరకు బిల్లులు రాలేదని కొందరు లబ్ధిదారులు అధికారులను అడగడం జరిగింది అలాగే సామాజిక తనిఖీకి హాజరు కాని అధికారులకు షోకాజ్ నోటీసులు అందిస్తామని తెలిపారు. సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు గ్రామాల్లో దండోరా వేయలేదని కొందరు లబ్ధిదారులు ఆరోపించారు. కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు పనులు చూపించలేదని, దుద్దేకుంట గ్రామంలో రికార్డుకు విరుద్ధంగా పనులు చేయడం, మాస్టర్ లో సంతకాలు అన్ని ఒకే రకంగా ఉండడం గుర్తించామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ సుధాకర్ హౌసింగ్ ఈ శివారెడ్డి ఉపాధి హామీ సిబ్బంది సర్పంచ్ సాలి భాయి, వైస్ ఎంపీపీ పుష్పావతి,టిడిపి నాయకులు కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, ఈశ్వరప్ప, బిజెపి మండల కన్వీనర్ వన్నూరు స్వామి, ఉపాధి హామీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## అమర రాజా కంపెనీలో

# 160 మందికి ఉద్యోగాలు

### - నియామక పత్రాలు అందజేసిన కంపెనీ ప్రతినిధులు

### - జాబ్ మేళా నిర్వహించిన అమర్ రాజా కంపెనీకి ప్రత్యేక కృతజ్ఞతలు - మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర, మేజర్ న్యూస్ : ప్రముఖ అమర రాజా కంపెనీ వారి ఆధ్వర్యం లో సోమవారం స్థానిక పట్టణం లోని యాదవ కళ్యాణ మండపం వద్ద జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ గుండు మల హాజరు అయ్యారు. కార్యక్రమం లో భాగంగా నియోజక వర్గంలో ని నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అందులో 160 మంది నిరుద్యోగులకు అమర రాజా కంపనీ ప్రతినిధులు వారిని ఎంపిక చేసుకుని,వారికి మాజీ ఎమ్మెల్సీ గుండు మల ఆధ్వర్యం లో నియామక పత్రాలు అందచేశారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులు మాట్లాడుతూ, అభివృద్ధిలో వెనుక బడిన నియోజక వర్గంలో వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్న నిరుపేద కుటుంబాలలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల లేక సతమతం అవుతున్న తమకు ఉద్యోగం కల్పించిన ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండు మల కు ప్రత్యేక కృతజ్ఞతలు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ,అమర్ రాజా కంపెనీ ప్రతినిధులు, మండల కన్వీనర్ లక్ష్మి నారాయణ, మద్దన కుంటప్ప, దాసిరెడ్డి, పాల్గొన్నారు.

## నేటి నుంచి స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ ప్రహల్లాద తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ కార్యక్రమం మంగళవారం ఉదయం 10 గంటలకు హనుమాన్ కూడలి నందు శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, తో పాటు మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి ప్రారంభిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత వల్ల ఆరోగ్యంగా ఉంటామని ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమం చేపట్టిందని ప్రజాప్రతినిధులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సహకరించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా మంత్రి సత్యకుమార్ పుట్టినరోజు వేడుకలు



పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండలం భారతీయ జన పార్టీ మండల అధ్యక్షులు బంగారు చంద్ర పరిగి వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు అంధుల పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. అదేవిధంగా పరిగి మండల సభ్యత్వ ప్రముఖ్ పరిగి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో పరిగిలో ఆంజనేయ స్వామి దేవస్థా నంలో అర్చన పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించి ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమర్ జన్మదినం సందర్భంగా సోమవారం ఆయన నివాసంలో ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధికార ప్రతినిధి అక్కులప్ప మాదిగ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కులప్ప మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాకు చెందిన సత్యకుమర్ రాష్ట్ర మంత్రి కావడం అభినందనీయమన్నారు. జిల్లా అభివృద్ధికి ఆయన కృషి చేయాలని కోరారు.



# ఘనంగా మిలాద్ -ఉన్- నబీ శాంతి ర్యాలీ

### - ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్:** మిలాద్ -ఉన్ -నబి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మీలాద్ శాంతి కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ శాంతిర్యా లీని నిర్వహించారు. శాంతి ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కదిరి శాసనసభ్యులు కంది కుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు. జగత్ ప్రవక్త, చిట్టచి వరి ప్రవక్త, సహనశీలు డు, సర్వ మానవ జాతికి దిక్సూచి అయిన మహమ్మద్ సొల్లెల్లాహు అలైహి జన్మదిన సందర్భంగా మిలాద్ కమిటీ వారు శాంతి ర్యాలీ చేశారు. నానా దర్గా నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా ముస్లిం సోదరులు కొనసాగించి యధా స్థానం వరకు నిర్వహిం చారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కంది కుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ బీద, ధనిక, జాతి భేదం, వర్ణభేదం, లేకుండా అందరూ సమానులే అని, ఒకే వరుసలో నిలబెట్టిన వ్యక్తి , సమాజంలో మహి ళలకు సముచిత స్థానం, ఆస్తిలో హక్కు ఉండాలని తెలిపిన వ్యక్తి, పరమత సహనాన్ని, వ్యక్తుల గురించి చెడుగా మాట్లాడడం, చాడీలు చెప్పడం చేయరా దని, దానధర్మాలు చేసి మానవులను అదుకొని, శాంతి, సౌభ్రాతత్వం కలిగి జీవనం సాగించాలని, కోరిన మనుబావులు మహమ్మద్ ప్రవక్త అన్నారు. ఆ జగత్ ప్రవక్త ఆ అల్లాహ్ ప్రతి మానవులకు జగత్ ప్రవక్త చూపిన బాటలో, పద్ధతిలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, ఎం ఎస్ పార్థసారథి, అత్తర్ చాంద్ బాషా, పవన్ కుమార్ రెడ్డి, కె ఎస్ బహవుద్దీన్, డైమండ్ ఇర్ఫాన్, అల్ఫా ముస్తఫా, హిదయాత్, కటిక ఖాదర్ బాషా, మత పెద్దలు, కుటాగుళ్ల దర్గా పీఠాధిపతి సయ్యద్ ఉబేదుల్లా హుసేని, హాఫీజ్ హబీబుల్లా, హాఫీజ్ షామీర్ భాష, ఖాజీ అన్సార్ బాషా, మీలా ద్ కమిటీ నిర్వాహకులు కర్నూల్ జంషీద్, మక్బుల్ అలీ ఖాన్, నిజాం, ఖితాబ్, మన్సూర్, తుమ్మల ఇలియాజ్, జె.ఎస్ మన్సూర్ , మత పెద్దలు, ముస్లిం మైనారిటీలు,అన్ని పార్టీల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఇతర మతాలకు చెందిన ప్రముఖ వ్యక్తులు తదితరులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. శాంతి ర్యాలీ ని సందర్భంగా పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి తో పాటు పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.

# ఘనంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

### - సర్వజన ఆస్పత్రి ఎదుట కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో అన్నదానం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ సభ్యులు వై సత్యకు మార్ యాదవ్ జన్మదిన వేడుకలు సోమ వారం ఘనంగా నిర్వహించారు. తొలుత మంత్రి నివాసానికి బీజేపీ నాయకులు వెళ్లి పుష్పగుచ్చాలు అందచేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం నగరం లో ప్రభుత్వ హాస్పిటల్లో కొనకొండ రాజేష్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిం చగా, ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సంధిరెడ్డి శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సత్య కుమార్ యాదవ్ ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన సత్యకుమర్ బీజేపీలో అంచలంచెలుగా ఎదిగి, నేడు ఒక రాష్ట్ర మంత్రి గా ఎదగడం ఎంతో సంతోషమన్నారు. పేద కుటుంబంలో జన్మించిన ఏనాడు అక్కడే ఆగిపోకుండా నిరంతరం కష్టపడుతూ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు నమ్మిన వ్యక్తిగా, పార్టీలో ఎంతో క్రమశిక్షణ తో వారి పని తీరు అందరికీ ఆశ్చర్యం కలిగించే దన్నారు. నేడు పార్టీలో ఎంతోమందికి వారి జీవితం ఆదర్శమని ,భవిష్యత్తు బిజెపి ఆణి ముత్యని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, అనంతపురం అసెంబ్లీ కన్వీనర్ గొంది అశోక్, జిల్లా కార్యదర్శి మల్లిక, శాంత కుమార్, శివ, కాటమయ్య, ఆశావాది రవికుమార్, రఫీ తదితరలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### - పలువురికి తీవ్ర గాయాలు

పుట్టపర్తి క్రైం, మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండలంలోని వీరజిన్నయ్యపల్లి సమీపంలో బులోరో వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొనగా పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సాయంత్రం నాలుగు గంటల సమయంలో పుట్టపర్తి నుంచి బొలెరో వాహనంలో ట్రాన్స్ఫార్మర్లు ఓడిసి మండలానికి తరలిస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. ఘటన జరిగిన వెంటనే పోలీసులకు స్థానికులు సమాచారం ఇచ్చామన్నారు. ఎస్సై కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ఈ ప్రమాదంలో డ్రైవర్ అశోక్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా ఒకరికి తలకు తీవ్ర గాయాలు అయ్యాయని ఇద్దరికి స్వల్ప గాయాలు అయినట్లు పేర్కొన్నారు. గాయపడిన వ్యక్తులను హుటాహుటిన కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం ప్రైవేటు ఆసుపత్రి స్టార్ నందు సోమవారం మార్క్ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి (అనంతపురం) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అనంతపురం నుండి వచ్చిన వైద్యులు రోగులను పరీక్షించారు. ఉచిత వైద్య శిబిరంలో గుండె దడ, గుండె నొప్పి,ఆయాసం, కళ్లు తిరగడం, గుండెలో మంట వంటి సమస్యలతో భాధ పడుతున్న రోగులను పరీక్షించారు. సుమారు 140మంది రోగులు వైద్య శిబిరానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో స్టార్ హాస్పిటల్ మేనేజ్ మెంట్,వైద్య సిబ్బంది,మార్క్ సూపర్ స్పెషాలిటీ వైద్యులు పాల్గొన్నారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగర్ బిపి పరీక్షలు రాయలచెరువు గ్రామం లయన్స్ క్లబ్ కార్యాలయం నందు సోమవారం మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని వారికి షుగర్ బీపీ తదితర పరీక్షలు నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు.

# వినాయక విగ్రహాలతో దద్దరిల్లిన రొద్దం





**రొద్దం, మేజర్ న్యూస్ :** వినాయక చవితిని పురస్కరించుకుని రొద్దం మండల వ్యాప్తంగా వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలో వివిధ వీధులలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జన కార్యక్రమానికి తరలించారు. మొట్టమొదటిసారిగా రొద్దం లో 21 అడుగుల వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు. గత 11రోజులుగా పూలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిరోజు పూజలు, హెూమాలు, సంగీత కచేరీలు, కోలాటం, నృత్యాలు ఘనంగా నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి హాజరై ప్రత్య క్యా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వినాయక లడ్డు వేలం పాటలో టిడిపి మహిళా అధ్యక్షురాలు పి సుబ్బరత్నమ్మ 25000 వేలకు లడ్డు ప్రసాదాన్ని దక్కించుకొని భక్తులకు పంచిపెట్టారు. కొలువైన గణనాథులను పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. డిజె సౌండ్‌తో యువత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నృత్యాలు చేస్తూ కోలాహలంగా పెద్ద చెరువులో నిమజ్జనానికి తరలి వెళ్లారు. అన్నదాన సేవా కార్యక్రమంలో సాయిబాబా భక్తులు పాల్గొన్నారు. స్థానిక ఎస్సై ఒలిభాషా బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యుత్ ఏఈ కృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతి వృద్ధాశ్రమంలో వైద్య పరీక్షలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల శ్రీ సత్య సాయి సేవ సమితి, సమాజ సేవకులు డాక్టర్ వెంకట శివారెడ్డి విజయ లక్ష్మి ఆధ్వర్యంలో పీస్ వెల్ఫేర్ సొసైటీ, డాక్టర్ల బృందం డాక్టర్ బొగ్గు సురేష్ డాక్టర్ నేత్ర వైద్య నిపుణుడు, డాక్టర్ ప్రవళిక కంటి వైద్యులు,సుధాకర్ ఆప్టోమెట్రిస్ట్ ,రాజేష్ ఆప్టోమెట్రిస్ట్, రాము ఆప్టోమెట్రిస్ట్, వారి సహాయ సహకారంతో హిందూపురం పట్టణం సమీపం సేవా మందిరం లో ఉన్న ప్రశాంతి వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు కంటి పరీక్షలు, చెవి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం కంటిలో వేసుకునే డ్రాప్స్ వారికి అవసరమైన మందులు అందజేశారు. అనంతరం సమాజ సేవకులు డాక్టర్ వెంకట శివారెడ్డి విజయలక్ష్మి మాట్లాడుతూ ఆపరేషన్ అవసరమైన వారికి వైద్య శిబిరం నిర్వాహకులు వృద్ధులను ప్రత్యేక వాహనంలో తీసుకెళ్లి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు.

## రోగులకు దుప్పట్లు పంపిణీ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ బిజెపి సభ్యత నమోదు ఇంచార్జ్ డాక్టర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ సందర్భంగా పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రి బయట డాక్టర్ గోపీనాథ్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి రోగులకు దుప్పట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరింపజేసి ప్రజలందరికీ వేగవంతమైన ఆరోగ్య సేవలకు అందించడానికి పెనుకొండ బిజెపి నాయకులు అందరూ కూడా కృషి చేస్తామని తెలియజేశారు,ఆరోగ్య శాఖ మంత్రి కుమార్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, రామాంజనేయులు, హనుమంతు, హరీష్, మధు, మురళి, ముత్యాలమ్మ, మమత, సుభద్రమ్మ, గంగమ్మ, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

### మంత్రి పుట్టినరోజు సందర్భంగా

## రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ అసెంబ్లీ గోరంట్ల మండలంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ నాయకత్వంలో జాతీయ కార్యదర్శి ధర్మవరం ఎమ్మెల్యే రాష్ట్ర విద్యా వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు మా ప్రియతమ నాయకులు వై సత్య కుమార్ యాదవ్ సత్తన్న పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేక్ కట్ చేసి రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, మేదర శ్రీనివాసులు, శంకర్ రెడ్డి,లక్ష్మీనారాయ, పి గంగాధర్, శంకర్, అశోక్ కాచర్ల హరీష్, వెంకటేష్, లక్ష్మిరెడ్డి,బాలకృష్ణ, పి కృష్ణ, మహిళా మోర్చా నాయకురాలు లక్ష్మీదేవి, ముంతాజ్, రామాంజినమ్మ మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### హంద్రీనీవా గండి

## పూడ్చివేత పనులు పరిశీలన

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ మండలంలోని కోనాపురం సమీపంలో హంద్రీనీవా మడకశిర బ్రాంచ్ కెనాల్ కు ఇటీవల హంద్రీనీవా కాలువ కట్ట తెగిన విషయం విదితమే, ఇటీవల కట్ట పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి సవితమ్మ ఆదేశించారు ఈ సందర్భంగా కట్ట పనులు త్వరితగతిన పనులు జరుగుతున్నాయి. సోమవారం మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు హంద్రీనీవా గండి పూడ్చే పనులకు మంత్రి భర్త వెంకటేశ్వరరావు మడకశిర బ్రాంచ్ కెనాల్ లోని ఎల్ 5దగ్గర 23వ కిలోమీటర్ దగ్గర గండి పూడ్చే పనులు పూర్తి చేయించి గొల్లపల్లి రిజర్వాయర్ ద్వారా అన్ని చెరువులకు సాగునీరు అందించడం ద్వారా త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తామని ఆయన తెలిపారు అలాగే పని జరుగుతున్న ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది తెదేపా నాయ కులు శ్రీరాములు, రమణమ్మ, గోపి , గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రజలకు మెరుగైన

## వైద్యం అందిస్తేనే ఆసుపత్రికి గుర్తింపు

**-ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజలకు మంచి వైద్యం అందిస్తే ఆసుపత్రికి మంచి గుర్తింపు లభిస్తుందని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ పుట్టపర్తి రోడ్డు లో విజయలక్ష్మి పిల్లల హాస్పిటల్ నూతన భవనానికి వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో వసతులను వారు పరిశీలించారు. చిన్నపిల్లలకు ఉండే వసతులు పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. చిన్నపిల్లలకు వచ్చే ప్రతి వ్యాధికి తగిన నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగాలను ప్రేమతో కూడా పలకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### జూడోలో ప్రతిభ చూపిన

## విద్యార్థినికి పరిటాలశ్రీరామ్ అభినందనలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** చెన్నైలోని జవహర్లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడి యంలో ఈనెల 12వతేదీ జరిగిన 4వ కేలో ఇండియా జూడో సౌత్ జోన్ సెలక్షన్లో ధర్మవరం విద్యార్థిని గవ్వల యువ సంధ్యా ప్రతిభచూపి గుజ రాత్లో జరిగే ఆలిండి యాటోర్నీకి ఎంపికైంది. దీంతో సోమవారం గాంధీనగర్ టీడీపీ కార్యాలయంలో గవ్వల య వసంధ్యాను తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ తోపాటు చేనేత ప్రముఖులు సంధ రాఘవ, మాంగళ్యశిల్క్ జింకా పురుషోత్తంలు అభినందిం చారు. భవిష్యత్తులో తన వంతు సహాయసహకారాలు అందిస్తామని ఆ విద్యార్థికి సూచించారు.ఆంధ్రప్రదేశ్కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు ఆకాక్షించారు.చదువుతోపాటు క్రీడలో కూడా మంచి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని వారు తెలియజేశారు.

## వరద బాధితులకు రూ. 2లక్షలు విరాళం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇటీవల కొన్ని రోజుల కిందట విజయవాడలో తీవ్ర దశలో వరదలు వచ్చి విజయవాడ వాసులు ఎన్నో ఇబ్బందులకు గురి కావడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలువురు ప్రముఖులు, వ్యాపారస్తులు, ప్రజలు తమదైన శైలిలో రాష్ట్ర ప్రభుత్వానికి చేయూతనిస్తున్నారు. ఇందులో భాగంగానే జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయశ్రీ, భర్త రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి నరసింహులు దంపతులు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్కు రెండు లక్షలు విలువ చేసే చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సత్య కుమార్ యాదవ్ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దంపతులు మాట్లాడుతూ మా గ్రీన్ కో అండ్ కంపెనీ ద్వారా ఇటీవలే ఐదు కోట్లు విలువచేసే చెక్కును కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అందజేయడం జరిగిందని తెలిపారు. తదుపరి సత్య కుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా తాను కళాకారిణి కావున సత్య కుమార్ చిత్రాన్ని డ్రాయింగ్ ద్వారా వేసి వారికి జన్మదిన కానుకగా అందించడం జరిగిందని తెలిపారు. తన చిత్రపటాన్ని డ్రాయింగ్ రూపంలో వేసి ఎంతగానో ఆశ్చర్యపదితులను చేసిన జయశ్రీ, డాక్టర్ నరసింహులు దంపతులకు సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా గోనుగుంట్ల నితిన్ సాయి జన్మదిన వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ కుమారుడైన గోనుగుంట్ల నితిన్ సాయి పుట్టినరోజు వేడుకలను పట్టణంలోని ప్రియాంక నగర్ లో అభిమానులు, నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆఫీసులో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సాహెబ్బి, సుజాతమ్మ, ప్రభావతి తోపాటు అరవింద్ రెడ్డి, వీరన్న, చల్లా హరి, బొట్టు శీనా, మల్లాకాలవ రాముడు, రామకృష్ణ, సే క్షావలి, సుబ్బారావు పేట గంగాధర్, ఇమామ్ సాబ్, గంగాధర్, జయశంకర్, ఆదెప్ప సుబ్బరాయుడు తో పాటు 40వ వార్డు నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే



మడకశిర,మేజర్ న్యూస్ :రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం ధర్మవరం పట్టణంలో నీ మంత్రి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే రాజు హాజరైనారు.అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ కు శాలువా కప్పి , పూల మాల వేసి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే కందికుంటను కలిసిన నూతన డీఎస్పీ



కదిరి, మేజర్‌న్యూస్ : కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ను సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగానే ఎమ్మెల్యే కంది కుంటకు డీఎస్పీ పుష్పగుచ్ఛం అందజేయ డంతో పాటు దుశ్శాలువతో సన్మానించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే కందికుంట ను కలవడం జరిగిందని తెలిపారు.

### కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి బాధ్యతలు స్వీకరణ..

కదిరి డీఎస్పీగా శివనారాయణ స్వామి స్థానిక డీఎస్పీ కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తాను కర్నూల్ ఏసీబీ డీఎస్పీగా పనిచేస్తూ బదిలీపై కదిరి డీఎస్పీగా రావడం జరిగింది. బాధ్యతలు చేపట్టిన డీఎస్పీని సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర కార్యదర్శి ఎంపిక పట్ల హర్షం

### ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా జి.పాతిరెడ్డి ఏకగ్రీవం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా అనంతపురం జిల్లా నుండి జి. పాతిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే కొందరు ఈ ఎంపికను విమర్శిస్తూ అనంతపురం జిల్లా శాఖ పేరుతో విడుదల చేసిన పత్రికా ప్రకటన ను ఖండిస్తున్నాము. రాష్ట్ర సబ్ కమిటీ లో ఖాళీ అయిన పదవుల భర్తీ పూర్తిగా రాష్ట్ర సంఘం నిర్ణయంలోనే జరుగుతుంది. రాష్ట్ర కార్యవర్గంలో ఈ ఎంపిక జరుగుతుంది. ఈ విషయంలో జిల్లా శాఖల ప్రతిపాదన అవసరం లేదు. నిబంధనావళి లో ఆ విషయం స్పష్టంగా ఉన్నది. సదరు విషయం రాష్ట్ర సంఘం జిల్లాకు చెప్పినప్పటికీ జిల్లా శాఖ రెండు పేర్లను రాష్ట్ర సంఘా నికి పంపించింది. రాష్ట్ర సంఘం అత్యంత ప్రజాస్వామ్యయుతంగా జి. పాతిరెడ్డి అనే రాష్ట్ర కౌన్సిలర్ ను రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసుకున్నది. ఈ ఎంపికలో 24 మంది కార్యవర్గ సభ్యులు లో 18 మంది పాతిరెడ్డి పేరుతో పెట్టిన ప్రతిపాదనను ఆమోదిం చారు. మిగిలిన 6గురు ఏకాభిప్రాయం కోసం ప్రయత్నించమని మాత్రమే సూచించారు. కానీ వేరే పేరును ఏ ఒక్కరు కూడా పేర్కొనలేదు. సంఘ నియమ నిబంధనలను అతిక్రమించి అంతర్గత విషయాలను బహిరంగ చర్చకు పెట్టడం సరైనది కాదని తెలియ జేస్తున్నాం. రాష్ట్ర సంఘం జి.పాతిరెడ్డి ఎంపికను అత్యంత ప్రజాస్వామ్యయుతంగా, ఏపీటీఎఫ్ నిబంధనావళికి అనుగుణంగా నిర్వహించిందని ఏపీటీయఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ రెడ్డి పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది.

## ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్లు , పండ్లు పంపిణీ

**కదిరి, మేజర్ న్యూస్ :** మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలలో భాగంగా సోమవారం ముస్లింలు పెద్ద ఎత్తున పండుగను జరుపుకోవడం జరిగింది.. అందులో భాగంగానే ఏపీ మెప్మా ఆధ్వర్యంలో కదిరి ప్రభుత్వ ఆసుపత్రి యందు పురిటి పిల్లలకు దుస్తులు, బాలింతలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెప్మా అధ్యక్షులు హాజీ ఖాదర్బాషా మాట్లాడుతూ జగత్ ప్రవక్త చిట్టచివరి ప్రవక్త సహనశీలుడు, సర్వ మానవజాతి దిక్సూచి మహమ్మద్ సొల్లె ల్లాహు వలై సొల్యం జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వ హించడం జరిగిందని తెలిపారు. పేద, ధనిక జాతి భేదం లేకుండా వర్ణభేదం లేకుండా అందరూ సమానులే అని ఒకే వరుసలు నిలబెట్టిన వ్యక్తి సమా జంలో మహిళలకు సముచిత స్థానం, ఆస్తి లో హక్కు ఉండాలని తెలిపిన వ్యక్తి ,ఆ జగత్ ప్రవక్త ఆ అల్లా హ్ ప్రతి ఒకరు ఆ మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఆసుపత్రి సూపరిన్టెంట్ హుస్సేన్, కమిటీ సభ్యులు చాంద్ భాషా, సాదిక్, ఇర్ఫాన్, ఇమ్రాన్, సోయల్ షేక్ ఇర్ఫాన్, మమ్మద్, అజీజ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# టీచర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్



**కదిరి, మేజర్ న్యూస్:** గత 20 రోజులుగా డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ జయంతి ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించు కొని నిర్వహిస్తున్న టీచర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీ రసవత్తరంగా జరిగింది. మ్యాచ్ అనంతరం సమావేశా నికి ముఖ్య అతిథు లుగా ఎంఈఓ లు కృష్ణ నాయక్, వెంకట్ రాముడు, వేమ నారా యణ, జిలాన్ హాజరయ్యారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న నంబులపూలకుంట జట్టు 15 ఓవర్లకు ఏడు వికెట్ల నష్టానికి 95 పరుగులు చేసింది. అందులో ఆనంద నాయక్ 28 పరుగులు, సందీప్ 25 పరుగులు చేశారు. తలుపుల జట్టు బౌల ర్లు భాస్కర్ 3,16,3 వికెట్లను పడగొట్టాడు. యోగేశ్వర్ నాయుడు 4,23,2 వికెట్ పడ గొట్టాడు. 96 పరుగుల లక్ష్యాన్ని తలుపుల జట్టుకు నిర్దేశించారు. 96 లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన తలుపుల జట్టు ఐదు వికెట్ల తేడాతో విజ యాన్ని ఖాయం చేసుకుంది. విన్నర్స్ జట్టుకు ట్రోఫీని , విన్నర్స్ మెడల్స్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ యోగేశ్వర్ నాయుడు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ఆనంద్ నాయక్, బెస్ట్ ఫీల్డర్ పవన్, బెస్ట్ బ్యాట్స్మెన్ చంద్రబా బు, బెస్ట్ బౌలర్ యోగేశ్వర్ నాయుడు మరియు బెస్ట్ వికెట్ కీపర్ జబివుల్లాలకు యు.టి.ఎఫ్ కదిరి డివిజన్ పక్షాన జిల్లా కోశాధికారి డి.శ్రీని వాసులు జిల్లా కార్య దర్శులు తాహిర్ వలి, వై.వి.సుబ్బారెడ్డిలు, ఆజం బాషలు అందజేశారు. రన్నర్స్ ట్రోఫీ మరియు రన్నర్స్ మెడల్స్ ఏ.పి.టి.ఎఫ్ (1938) జిల్లా శాఖ పక్షాన సురేంద్ర, బాబా ఫక్రుద్దీన్ అందజేశారు. అఫీషియల్స్ జ్ఞాపికలను డి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు గౌసుల్ ఆజామ్ అందజేశారు. టీం జ్ఞాపికలను స్వర్ణ భారత్ గ్యాస్ ఏజెన్సీస్ పి ఆర్ టి యు సంఘం శ్రీధర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు రామ్మోహన, హరి ప్రసాద్ రెడ్డి, నారాయణ నిర్వాహక బృందం శ్రీనివాసులు, అశ్వర్థ నారాయణ, మనోహర, గోపాల్ రెడ్డి, శివరామకృష్ణ, నాగేంద్ర, వెంకట్ నారాయణ, రుద్రమ రెడ్డి, నాగరాజు పది మండలాల ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## హిందూపురం రూరల్‌లో బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం



**హిందూపురం మేజర్ న్యూస్:** బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా హిందూపురం రూరల్ తూముకుంట చెక్ పోస్ట్ లో సోమవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా హిందూపురం రూరల్ బిజెపి అధ్యక్షుడు చక్రపాణి ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ రమణమూర్తి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బి అమర్,రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ వెంకట శివప్ప, పట్టణ అధ్యక్షుడు కరణం నగేష్ బాబు, ఎం పి టి సి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సంరక్షణతో పాటు ప్రజాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కృషి చేసే పార్టీ బిజెపి పార్టీ నేనని నాయకులు పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. బిజెపి సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతం తో పాటు ప్రజా సంక్షేమానికి కృషి చేస్తామని పలువురు ముందుకు వచ్చి బిజెపి సభ్యత్వాన్ని తీసుకున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### – ఎస్సై వెంకట నారాయణ



అమడగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రం లోని స్థానిక రెవిన్యూ కార్యా లయం సమీపం లో ఎస్సై వెంకట నారా యణ సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఎస్సై వెంకటనారాయణ మాట్లాడుతూ వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగాపాటించాలన్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ లు ధరించాలని సూచించారు.వాహనదారులు ఇంటి నుంచి బయటకు రాగానే కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపాలన్నారు. ఆటోలు, పరిమితికి మించి ప్రయాణికులు వాహ నాల్లో తరలించరాదని అతివేగం ప్రమాదకర మన్నారు. మద్యం సేవించి వాహనాలలో నడిపే వారిపై చట్టప రమైన చర్యలు తీసు కొని కేసులు నమోదు చేస్తామని చెప్పారు. పలు వాహనాలకు రికార్డులు చెక్ చేసారు. రికార్డులు సరిగా లేని వాహ నాలకు జరిమానా విధించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటనారాయణ తో తో పాటు హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, సిబ్బంది భాస్కర్, విజయ్,భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యాధికారి ధనుంజయ బాధ్యతలు స్వీకరణ



అమడగూరు, మేజర్ న్యూస్: మండల పశువైద్యా ధికారిగా ధనుంజయ సోమవారం బాధ్య తలు చేపట్టారు. ఈయన ఆర్లగ ద్ద పశు వైద్యాధికారిగా పనిచేస్తూ బదిలీపై ఆమడ గూరు పశువై ద్యాధికారిగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పశువై ద్యాధి కారి ధనుంజయ మాట్లాడుతూ మండలంలో పాడి ఆవులు, గొర్రెలు, మేకలు ఆరోగ్యంపై దృష్టిసారిస్తానన్నారు. మండల కేంద్రమైన ఆమడగూరు కు పశు వైద్యాధికారి గత రెండు సంవత్సరా లుగా ఇన్చార్జ్ అధికా రులే విధులు నిర్వహి స్తున్నారు. పశువైద్యా ధికారి సోమవారం బాధ్యతలు స్వీకరించ డంతో పాడి రైతులు, గొర్రెల యజమానులు, తదితర రైతులు పశువైద్యాధికారి బాధ్యతలు చేపట్టడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పుట్టినరోజు పురస్కరించుకొని సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి నాయకులు కేకు కట్ మంత్రి కి, జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. రాష్ట్ర మంత్రి ఆరోగ్యంగా ఉండి ప్రజలకు నిరంతరం సేవలందించాలని నాయకులు కోరారు. మంత్రి చిన్న వయసు నుండి భారతీయ జనతా పార్టీలో, ఆర్ఎస్ఎస్ లో చురుగ్గా పనిచేసే అందరి మన్ననలు పొందిన వ్యక్తి అన్నారు. కార్యక్ర మంలో నాయకులు శరత్ కుమార్ రెడ్డి, రంగారెడ్డి, అశ్వర్థప్ప, సురేష, వీరాంజి తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

# నగరంలో మిలాద్ ఉన్ నబి ర్యాలీ

## - పాల్గొన్న నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో మిలాద్ ఉన్ నబి పండుగని పురస్కరించుకుని నిర్వహించిన ర్యాలీలో నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నగరంలోని పాతూరు నుంచి టవర్ క్లాక్ వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని ముస్లింల ర్యాలీలో ప్రత్యేకతగా నిలిచారు. మొహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం నగరంలో ప్రతి ఏటా ర్యాలీ నిర్వహించడం ఆనవాయితీగా మారిందని ముస్లింలలో ఐక్యతను చాటి చెప్పేందుకు ఇలాంటి ర్యాలీ ఎంతో దోహదం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా మొహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారని అనంతలో అదే ఆనవాయితీగా మారిందన్నారు. యువత ముస్లిం మైనార్టీలు మత పెద్దలు ర్యాలీలో పాల్గొని ఎంతో ఉత్సాహాన్ని నింపారు. మొహమ్మద్ ప్రవక్త జీవిత విశేషాల గురించి వివరిస్తూ ఆయన ఔన్నత్యాన్ని చాటిచెబుతూ ర్యాలీ కొనసాగింది. ప్రధానంగా ముస్లింల అత్యంత పవిత్రమైన మక్కా మదీనా నమూనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం




నగరంలో పలు ప్రాంతాలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన చేతులమీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగరంలోని ఆ సార్ మసీదులో నిర్వహించిన కేశదర్శణ కార్యక్రమానికి పాల్గొని కేశాన్ని దర్శించారు

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# జర్నలిస్టులను అన్ని విధాలుగా ఆదుకుంటాం - ఎమ్మెల్యే రాజు

**మడకశిర మేజర్ న్యూస్ :** జర్నలిస్టుల సంక్షేమ కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఎమ్మెల్యే రాజు తెలిపారు. పుట్టపర్తి లోని సాయి ఆరామం ఫంక్షన్ హాల్ నందు సోమవారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ ల సమావేశం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి , హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య జర్నలిస్టులు వారధి లాగా పనిచేసే వారు జర్నలిస్టులు అని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంలో ఎన్నో కష్టాలు బాధలు, అవమానాలు పడుతూ వృత్తికి న్యాయం చేస్తున్నవారు జర్నలిస్టులనీ ఆయన తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం లో జర్నలిస్టులు నిజాయితీగా పనిచేస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిందనీ ఆయన తెలిపారు. జర్నలిస్టుల ఇన్సూరెన్స్ విషయంలో కానీ అక్రిడేషన్ విషయంలో గత వైసిపి



ప్రభుత్వం జర్నలిస్టులకు పూర్తిగా అన్యాయం చేసిందనీ ,గత ప్రభుత్వంలో తన అనుకూల పత్రికలకు, మీడియాకు మాత్రమే అక్రిడేషన్లు ఇచ్చిందని, మిగతా పత్రికలు, మీడియాకు, సీనియర్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇవ్వకుండా తీవ్రంగా అన్యాయం చేసిందని ఆయన తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో జర్నలిస్టులు స్వేచ్ఛగా తమ సమస్యలను ఎమ్మెల్యే లకు, ప్రజా ప్రతినిధులకు చెప్పుకునే పరిస్థితి ప్రస్తుతం ఉందని ఆయన తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. గతంలో జాతి ఉద్యమాలు చేసినప్పుడు నా వెనుక ఉండి నన్ను నాయకుడిని చేసిన మీడియాను జర్నలిస్టులకు జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. మడకశిర నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టులకు భంగం కలగకుండా ఇళ్ల పట్టాల విషయంలో అక్రిడేషన్ల విషయంలో జర్నలిస్టులకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే రాజు తెలిపారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం, కుందుర్పి
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల

# రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థి హేమలత

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటిలకు అనంతపురం నగరంలోని జీసెస్ నగర్‌లో ఉన్న యస్వి డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని జి. హేమలత రాజమండ్రి లో జరిగిన జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్" పోటీలలో గెలుపొందింది. అనంతరం రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ చక్రధర్ రెడ్డి విద్యార్థిని అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో రాణించి ఇంకా జాతీయ స్థాయిలో జరిగే పోటీలలో కూడా గెలుపొందాలని ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ఏవి ప్రసాద్ , వైస్ ప్రిన్సిపాల్ డా. టి. శ్రీనివాసులు, ఎ.ఓ శ్రీనాథ్ ,వ్యాయామ అధ్యాపకులు ఎంశ్రీనివాస్‌నాయక్,అధ్యాపక,అధ్యాపకేతర బృందం ఎంపికైన విద్యార్థిని అభినందించారు.




# నిట్టూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతులు



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి నిట్టూరు సబ్‌స్టేషన్ను సోమవారం రైతులు ముట్టడించారు. పదిరోజులుగా విద్యుత్ సరఫరా సక్రమంగా చేయడం లేదని ఆరోపిస్తూ రైతులు సబ్ స్టేషన్ ను ముట్టడించారు. ఈ సందర్భంగా రైతులు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో తోటలు కింద సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను సావధానంగా వినిన గుత్తి డి ఈ రాజశేఖర్, రైతులకు సానుకూలంగా స్పందించారు. తమ సమస్య పరిష్కారమైనందుకు రైతులు అక్కడ నుండి వెళ్లిపోయారు.

# బై..బై.. బొజ్జ గణపయ్య

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన రౌడి వినాయక సేవ సమితి సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు వినాయక చవితి



వేడుకల్లో స్వామివారికి తొమ్మిది రోజులపాటు వివిధ రకాల అలంకరణతో ధూప దీప నైవేద్యాలతో పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బొజ్జ గణపయ్యను గంగమ్మ ఒడిలోకి చేర్చే ముందు రౌడి గణేష సేవ సంఘము ఆధ్వర్యంలో ఉదయం నుండి విఘ్నేశ్వరునికి అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం స్వామివారిని ట్రాక్టర్ పైన చిలమత్తురు పురవీధుల గుండా ఊరేగిస్తూ మరియు విగ్నేశ్వరుని ఊరేగింపు కార్యక్రమంలో డీజే శబ్దాలకు పిల్లలు కేరింతలు వేసి చిందులు వేస్తూ జై గణేష బాయ్ బాయ్ గణేశ అంటూ వినాయకుని నిమగ్న కార్యక్రమం నిర్వహించారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సిద్ధం కావాలి

**అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ :** ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర సమితి సమావేశం నగర అధ్యక్షులు మంజునాథ్ అధ్యక్షతన నగర నిర్మాణ మహాసభలు నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో సోమవారం జరిగాయి. ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణయ్య కుళాయి స్వామి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నగరంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేయడానికి విద్యార్థి నాయకులకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీలల్లో భాగంగా జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దుచేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం నగర




నూతన కమిటీని ఎన్నుకున్నారు. నగర అధ్యక్షులుగా మంజునాథ్ ,ఉపాధ్యక్షులుగా రాధా ,జ్యోతి ,హరికృష్ణ నగర ప్రధాన కార్యదర్శిగా ఉమా మహేష్ ,నగర ఉపాధ్యక్షులుగా తారక్ ,సమీర్ ,నగర కోశాధికారిగా నాని, 19మంది కార్యవర్గ సభ్యులు ,37కౌన్సిల్ సభ్యులతో నూతన కౌన్సిల్ ని ఎన్నుకునట్లు తెలిపారు.

# 13నుండి 'స్వచ్ఛత హీ సేవా - 2024'

**యాడికి, మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2 న వారికి నివాళులు అర్పిస్తూ ఆరోజును "స్వచ్ఛ భారత్ దివస్" జరుపుకుంటున్నాము. దీనికి 15 రోజులు ముందు నుండి స్వచ్ఛతా హి సేవ (ఎస్‌హెచ్ఎస్) కార్యక్రమమును 2017 నుండి నిర్వహించుచున్నాము. ఈ సంవత్సరం "స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమము 13 సెప్టెంబర్ నుండి 01 అక్టోబర్ వరకు "స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛత" అను ఇతివృత్తము ద్వారా నిర్వహించు కొనుచున్నాము. స్వచ్ఛత పట్ల మన స్వభవంలోనూ, సంస్కారం లోనూ మార్పు రావాలి. ఈ కార్యక్రమము 3 ముఖ్యమైన అంశముల ప్రాతిపదికన నిర్వహించబడుతోంది. ఆ మూడు అంశములు ఏవనగా, ఒకటి "స్వచ్ఛతా కి భాగీదారీ " ఇందులో ప్రజల భాగస్వామ్యం, క్లాప్ మిత్రల ద్వారా ఆవగాహన కార్యక్రమము రెండు సంపూర్ణ స్వచ్ఛత తోబాటు "స్వచ్ఛతా లక్షిత్ ఎకాయి" పిటియుబ్లాక్ స్పాట్స్, ఇందులో మెగా శుభ్రత కార్యక్రమము ప్రజల భాగస్వామ్యం తో శుభ్రం చేయడం. మరియు మూడవది " సఫాయి మిత్రా సురక్ష శిబిర్ " క్లాప్ మిత్రాలకు హెల్త్ చెక్ అప్ లు , సామాజిక భద్రత అంశములు ఉంటాయి. ఈ స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమాలు మన మండలములో 17-09-2024 నుండి 01-10-2024 వరకు రోజువారి కార్యక్రములు ప్రతి గ్రామపంచాయతీ లలో నిర్వహించ బడును. స్వచ్ఛతా ప్రతిజ్ఞ, మానవ హారం, స్వచ్ఛతా పరుగు, సైకిల్ పరుగు, మారథాన్, ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛత, అమ్మ పేరుతొ ఒక మొక్క నాటడం, చెత్త దిబ్బలను లేకుండా చేసి చూడ చక్కని ప్రదేశంగా చేయడం, మొక్కలు నాటడం, సెల్ఫీ పాయింట్ గా మార్చడం మొదలగునవి. కావున ప్రజలు, విద్యార్థులు, ఎస్‌హెచ్‌జి సభ్యులు, యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము. ఈ 15 రోజులలో మన గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా చేసి దేశ స్థాయిలో గుర్తింపు మరియు అవార్డులు తీసుకొని రావడంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు కలిసికట్టుగా పాల్గొని స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని మన మండలములో విజయవంతం చేయాలని కోరుతున్నాము.

# భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు

యాడికి, మేజర్ న్యూస్ : మండలంలోని యాడికి, రాయలచెరువు తదితర గ్రామాలలో ముస్లింల ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా మసీదు ప్రాంగణాలలో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాలలో మక్కా, మదీనా నమూనాలను ప్రదర్శిస్తూ, మహమ్మద్ ప్రవక్తను స్తుతిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ అవినీతి, అక్రమాలు, మద్యపానం, జూదం, అశ్లీలం అంటరానితనం, నిరక్షరాస్యత, ఆడ సంతానం హత్యలు, అత్యాచారాలు తదితర వాటిని నిర్మూలించాలనే మహోన్నత సంకల్పంతో మహమ్మద్ ప్రవక్త బోధనలు అందరిని విశేషంగా ఆకట్టుకొని, ఆచరించేలా చేశాయన్నారు. సత్యం, ధర్మం, న్యాయం ఆచరిస్తూ ఆకలి దప్పులతో



ఉన్న నిరుపేదలకు అన్నదానం నిర్వహించాలని తదితర ఉపన్యాసాలు మహమ్మద్ ప్రవక్త బోధించినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం సామూహిక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

### -ర్యాలీ పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్ : మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని సోమవారం తాడిపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా ముస్లీంలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించడంతో పాటు శాంతి యాత్రలు చేపట్టారు. ఈ సందర్భంగా శాంతియాత్రల్లో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ పాల్గొన్నారు. ముస్లింలను ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ఈద్ ముబారక్ బాయ్ అంటూ ఆ లింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు జరగకుండా డీఎస్పీ జనార్దన్ నాయు డు ఆధ్వర్యంలో పట్టణ సిఐ సాయి ప్రసాద్, రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తో కలిసి గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఘనంగా మిలాదున్ నబీ వేడుకలు

అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ : జమాఅతే ఇస్లామీ హింద్ అనంతపురం శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా మీలాదున్ నబీ వేడుకలు నిర్వహించారు. మహిళా విభాగం ఆధ్వర్యంలో రాజీవ్ కాలనీలో ఉన్న వృద్ధ, అనాథనాశ్రమంలో వారికి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అఖిల పర్వీన్ మాట్లాడుతూ ముహమ్మద్ ప్రవక్త జన్మదినం రోజున మిలాదున్ నబీ పండుగ జరుపుకుంటారని అన్నారు. భూవానులపై కరుణ చూపండి, మీపై పైనున్న దేవుడు కరుణ చూపుతాడన్న ప్రవక్త సూక్తిని దృష్టిలో పెట్టుకుని జమాఅత్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ముహమ్మద్ ప్రవక్తను ఆదర్శంగా తీసుకుని పరుల పట్ల దయ చూపుతూ సేవలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగ సభ్యులు రెహనా, భాను, సల్మా, నుసురత్, తదితరులు పాల్గొన్నారు.

## వేల్పుకుండను కాపాడాలని మంత్రికి వినతి



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండలంలోని పాపిరెడ్డి పల్లె వద్ద 44వ జాతీయ రహదారి పక్కన వేల్పుకుండా లో క్వారీలు ఏర్పాటుతో చుట్టుపక్కల తమ గ్రామాల సమస్యల బారిన పడుతున్నాయని అందుకోసం వేల్పుకుండను కాపాడండి అంటూ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మకు చుట్టుపక్కల ఉన్న గ్రామాలు ప్రజలు వినతి పత్రం అందజేశారు. సోమవారం మంత్రి సవితమ్మ బెంగళూరుకు వెళుతున్న తరుణంలో ఆమెను చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు రైతులు అడ్డగించారు. క్వారీ వల్ల తమ గ్రామాలకు నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాపిరెడ్డిపల్లి, నాగినాయనిచెరువు, తాండా వాసులు ఆమెతో మాట్లాడుతూ వేలుపు కొండను కాపాడండి అంటు తమ పంట పొలాలు, చెరువులు, ఇళ్ళు ధ్వంస్వం అవుతున్నాయని మంత్రికి తదితర సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.

### దూదేకుల సేవా సంఘం ఆధ్వర్యంలో

## మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలు

తాడిపత్రి మేజర్ న్యూస్ : దూదేకుల సేవా సంఘం ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పుట్లూరు రోడ్డు దూదేకుల సేవా సంఘం కార్యాలయం వద్ద సోమవారం మిలాద్ నబి పండుగ సందర్భంగా



దూదేకుల సేవా సంఘం అధ్యక్షుడు పెయింటర్ బాషా అధ్వర్యంలో సేవ హెల్త్, ఎడ్యుకేషన్ రక్త సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా దూదేకుల సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాపనపల్లి కటాలప్ప పట్టణ సీఐ సాయి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ సాయి ప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం చేయడంతో ఒక ప్రాణానికి ప్రాణం నిలబెట్టిన వారమవు తామన్నారు. ఎంతోమంది సమయానికి రక్తం దొరకక ఇబ్బందులు పడుతూ ఉంటారు. అలాంటి వారికి ఇలాంటి రక్తదాన శిబిరాలలో రక్తదానం ఇవ్వడం వల్ల ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సేవా సంఘం సెక్రటరీ కడియాల పెద్ద హాజీ, ట్రెజరర్ డీకే. హుసేన్ సభ్యులు సూర్య స్కూల్ బాబయ్య, పద్మా వాణి స్కూల్ నాగ పేరయ్య నేతాజీ స్కూల్ దస్తగిరి ప్లాట్ల బిజినెస్ అబ్దుల్ రహమాన్, డోంగ్రీ గఫూర్ పాల్గొన్నారు.